**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 11.10.2018

## మున్సిపల్ కార్మికులపై నిర్బంధాన్ని ఖండించండి

జివో నెం. 279 రద్దు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రకటించడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి అరెస్టులు చేశారు. తెనాలిలో ఒక మహిళా కార్మికురాలు స్పృహ కోల్పోయారు. పశ్చిమగోదావరి జిల్లాలో పోలీసు వాహనాలలో నిర్లక్ష్యంగా మనుషులను ఎక్కించగా వ్యాన్ డోర్ ఊడిపోయి ముగ్గురు కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే తరహా నిర్బంధాన్ని అమలు చేశారు. 400 మందికి పైగా అరెస్టులు చేసి కేసులు పెట్టారు. దీన్ని బట్టే మున్సిపల్ కార్మికుల పట్ల ఎంత నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తున్నారో వెల్లడవుతుంది.

ఇటు ప్రజలపై భారాలు మోపుతూ, అటు ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేసే 279 జివోను రద్దు చేయమని దీర్ఘకాలంగా కార్మికులు ఆందోళన చేస్తున్నా సమస్యను పరిష్కరించకుండా కార్మికుల ఆందోళనను అణచివేయడానికి చూస్తున్నది. కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని పైపై ప్రగల్భాలు పలుకుతూ వాస్తవంలో మాత్రం ప్రైవేటు సంస్థలకు సాగిలబడుతున్నది. ప్రజారోగ్యం కోసం మురికిలో సైతం పని చేసే పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా ఉండాలి. జివో నెం. 279 రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి